
ఆంధ్రజ్యోతి

andhrajyothy.com

సోమవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 30.2, కనిష్ఠం 16.3

నిజామాబాద్

జిల్లా వార్తలు



మంగళవారం 10 డిసెంబరు 2024



ఆర్టీసీని వేధిస్తున్న సిబ్బంది కొరత

- ఉన్న డ్రైవర్లతోనే నెట్టుకొస్తున్న ఆర్టీసీ యాజమాన్యం
- కొత్త డ్రైవర్ల నియామకం ఎప్పుడో?
- రీజియన్ వ్యాప్తంగా 161 మంది డ్రైవర్ల కొరత
- ఆరు డిపోల్లోనూ అదే పరిస్థితి

సుభాష్‌నగర్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ బస్సులు పరుగులు తీయడానికి అనేక ప్రతిబంధకాలు ఎదురవుతున్నాయి. సాంకేతిక సమస్యలకు తోడు సరిపడా డ్రైవర్లు లేక ఆశించిన మేరకు ట్రిప్పులు తిరగడం లేదు. కొన్నేళ్లుగా ఆర్టీసీలో డ్రైవర్ల నియామకాలు లేకపోవడంతో నిజామాబాద్ రీజియన్లో కొరత నెలకొంది. దీంతో రీజియన్ వ్యాప్తంగా వందలాది ట్రిప్పులు తిరగడం లేదు. నానాటికీ ప్రయాణికుల సంఖ్య పెరుగుతుండగా, అవసరాల మేరకు బస్సులు తిరగకపోవడంతో ఆదాయానికి సైతం గండి పడుతోంది. కొత్త బస్సుల కొనుగోలుపై ఆసక్తి చూపుతున్న ప్రభుత్వం వాటిని నడిపించే డ్రైవర్ల నియామకాలపై మాత్రం దృష్టిపెట్టడం లేదు. ఆర్టీసీ నిజామాబాద్ రీజియన్ పరిధిలో డ్రైవర్ల కొరత తీవ్రంగా వేధిస్తుంది. డ్రైవర్లు తక్కువగా ఉండడంతో బస్సులు నడపడం ఇబ్బందిగా మారింది. నిజామాబాద్ రీజియన్ పరిధిలో ఆరు డిపోలలో ఇదే పరిస్థితి నెలకొంది. డ్రైవర్ల కొరత తీవ్రంగా వేధిస్తుండడంతో ఉన్న డ్రైవర్లకు పనిభారం ఎక్కువైంది. ఉన్న డ్రైవర్లతోనే ఆర్టీసీ యాజమాన్యం నెట్టుకు వస్తుండడంతో డ్రైవర్లు తమ ఆరోగ్య పరిస్థితి పట్ల ఆందోళన చెందుతున్నారు. డ్రైవర్లకు 8 గంటల పని అనంతరం మరో 8 గంటలు విశ్రాంతి ఇవ్వాల్సి ఉంటుంది. ప్రస్తుతం డ్రైవర్ల కొరత తీవ్రంగా వేధిస్తుండడంతో ఉన్న డ్రైవర్లు రెండు డ్యూటీలు విశ్రాంతి లేకుండా చేయాల్సి వస్తుందని వాపోతున్నారు. కొందరు డబ్బుల కోసం డబుల్ డ్యూటీలు చేసి తమ ఆరోగ్యాలను పాడుచేసుకుంటున్నారు. మరికొందరు ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ఉన్న డ్యూటీని చేసుకుని వెళ్లిపోతున్నారు. కొన్నిసార్లు డ్రైవర్లు దొరక్కపోవడంతో ఆర్టీసీ ఉన్నతాధికారులు ఇబ్బందులు పడుతున్నారు. వారి డ్యూటీలను సర్దుబాటు చేయలేక తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉన్న డ్రైవర్లను బతిమిలాడుకొని డ్యూటీలకు పంపిస్తున్నారు. నిజామాబాద్ రీజియన్ వ్యాప్తంగా ఆరుడిపోలలో ఇదే పరిస్థితి నెలకొంది. నిజామాబాద్ రీజియన్ లోని నిజామాబాద్-1, నిజామాబాద్-2, ఆర్మూర్, బోధన్, బాన్సువాడ, కామారెడ్డి డిపోలలో డ్రైవర్లు ఉండాల్సిన దానికంటే తక్కువనే ఉన్నారు.



• ఆర్టీసీ బస్టాండ్ (ఫైల్)

కాంగ్రెస్ ప్రభుత్వం మహాలక్ష్మీ పథకం చేపట్టిన తర్వాత డ్రైవర్ల పరిస్థితి మరీ దారుణంగా తయారైంది. బస్సులో సుమారుగా ప్రయాణించే వారికంటే ఎక్కువ మంది ప్రయాణిస్తుండ డంతో ఎక్కడంటే అక్కడ ఆపాల్సిన పరిస్థితులు వస్తుండడంతో డ్రైవర్లు మరింత కుంగిపోతున్నారు. అక్కడక్కడ డ్రైవర్లపై దాడులు కూడా జరు గుతుండడంతో డ్రైవర్లు ఇబ్బందులు పడుతున్నారు. ఉన్న డ్యూటీ చేసు కుని ఇంటికి వెళ్లిపోతే చాలనుకుంటున్నారు. కానీ డ్రైవర్ల కొరత వేధి స్తుండడంతో కొందరు డబ్బుకు ఆశపడి డబుల్‌డ్యూటీలు చేసి తమ ఆరో గ్యాన్ని పణంగా పెడుతున్నారు. ఇదంతా ఉన్నతాధికారులకు తెలిసినా ఏమీ చేయలేని పరిస్థితి ఏర్పడింది. రోజువారి బస్సులను నడపాలంటే డ్రైవర్లు తప్పనిసరిగా డ్యూటీలు చేయాల్సిందే. తక్కువగా ఉండడంతో ఉన్నవారిని తీసుకువచ్చి యదావిధిగా బస్సులు నడిపేందుకు ఉన్నతాధికారులు తలలుపట్టుకుంటున్నారు.

జిల్లాలో రీజియన్ 160 మందికి పైగా డ్రైవర్ల కొరత

నిజామాబాద్ రీజియన్ వ్యాప్తంగా ఎక్కడాలేని డ్రైవర్ల కొరత వేధిస్తోంది. నిజామాబాద్ రీజియన్‌లో సుమారు 590 ఆర్టీసీ బస్సులు ఉన్నాయి. వీటిని నడిపేందుకు డ్రైవర్లు తగినంత లేరు. మొత్తం డ్రైవర్లు 763 మంది పనిచేస్తున్నారు. నిజామాబాద్ రీజియన్‌లోని నిజామాబాద్ డిపో-1లో 27మంది డ్రైవర్లు ఉండగా,

(మిగతా 8వ పేజీలో..)



వినతులు స్వీకరిస్తున్న అధికారులు

ప్రజావాణికి 95 వినతులు

నిజామాబాద్ అర్బన్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ప్రజావాణి కార్యక్రమానికి ఈ వారం 95 వినతులు వచ్చాయి. జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్, ఇతర అధికారులు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యత నిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని ఆయన అధికారులకు సూచించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి అదనపు కలెక్టర్‌తో పాటు డీఆర్‌డీవో సాయాగౌడ్, ఆర్డీవో రాజేంద్రకుమార్, ఇన్‌చార్జీ డీపీవో శ్రీనివాస్‌కుమార్ తదితరులు అర్జీలు స్వీకరించారు. అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా వెంట వెంటనే పరిశీలన జరపాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రుణమాఫీ కాలేదు..

తమకు ప్రభుత్వం ద్వారా 2లక్షల రుణమాఫీ కాలేదని అదేవిధంగా ఆరు గ్యారంటీ పథకాలు అమలు కావడంలేదని కమ్మర్‌పల్లికి చెందిన మహిళలు యశోద, నర్సమ్మ, శోభ, పావణి, పారిజాతం తదితరులు కలెక్టరేట్‌కు వచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాదైనా తమకు పథకాలు అందడం లేదని అఖిల భారత ప్రగతిశీల రైతు కూలీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.

కలెక్టరేట్‌కు వచ్చిన భవానీనగర్ కాలనీవాసులు

నగరంలోని భవానీనగర్‌లో అనేక సమస్యలు ఉన్నాయని డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంటుందని కాలనీలో పార్క్‌లకు ఫెన్సింగ్‌లేక కబ్జాకు గురవుతున్నాయని కావున సమస్యలు పరిష్కరించాలని ప్రజావాణిలో వినతి పత్రం అందజేశారు.

ఉద్యోగం పేరుతో మోసం

వైద్య ఆరోగ్య శాఖలో ఉద్యోగం ఇప్పిస్తామని ఓ వ్యక్తి తమను మోసం చేశాడని ముజాహిద్‌నగర్‌కు చెందిన రజియా సుల్తాన ప్రజావాణిలో ఫిర్యాదు చేసింది. నర్సింగ్ శిక్షణ పూర్తి చేసి ఉద్యోగ ప్రయత్నాల్లో ఉన్న తనను ఓ వ్యక్తి రూ.40వేలు తీసుకుని ఉద్యోగం ఇప్పిస్తానని మోసం చేశాడని అతనిపై చర్యలు తీసుకోవాలని కోరింది.

రూ.3కోట్ల విలువైన ఎండు గంజాయి కాల్చివేత

జక్రాన్‌పల్లి, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): నిజామాబాద్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు సోమవారం ఆర్మూర్, బోధన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 60 కేసులు పట్టుబడగా రూ.3.5కోట్ల విలువైన 1007.02కేజీల ఎండు గంజాయిని పట్టుకొని కాల్చివేసినట్టు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. మండలంలోని పడకల్‌లో మెడికేర్ సర్వీసెస్‌లో 1007.02కిలోల ఎండు గంజాయి, 35 కేజీల గంజాయి చాక్లెట్లు, ఏడు కేజీలు డ్రైజోఫాం, ఎనిమిది కిలోల అల్ప్రాజోలం, రెండు గంజాయి మొక్కలను దహనం చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోధన్, ఆర్మూర్ ఎస్‌హెచ్‌వోలు, సిబ్బంది పాల్గొన్నారు.



వేల్పూర్‌లో మాజీ సర్పంచ్‌లను అరెస్టు చేసిన పోలీసులు

మాజీ సర్పంచ్‌ల ముందస్తు అరెస్టు

వేల్పూర్, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): చలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళతారన్న వేల్పూర్ మండల గ్రామాల మాజీ సర్పంచ్‌లను సోమవారం తెల్లవారు జామున వేల్పూర్ పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తమకు రావాల్సిన అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ మాజీ సర్పంచ్‌లు హైదరాబాద్‌లో జరిగే చలో అసెంబ్లీ కార్యక్రమానికి వేల్పూర్ నుంచి తరలివెళ్లేందుకు సిద్ధమవుతుండగా పోలీసులు వారిని ముందస్తుగా అరెస్టు చేశారు.

ఏర్గట్ల: పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ తలపెట్టిన అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా సోమవారం మండలంలోని మాజీ సర్పంచ్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము సర్పంచ్‌లు పదవిలో ఉన్నప్పుడు చేపట్టిన పనులకు సంబంధించిన బిల్లులు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు పత్తిరెడ్డి ప్రకాష్, భీమనాతి భానుప్రసాద్, బాలాజీ గౌడ్, గద్దె గంగారాం, సాగర్, నీవన్‌లు పాల్గొన్నారు.

బోధన్ రూరల్: బోధన్ మండలంలోని వివిధ గ్రామాల మాజీ సర్పంచ్‌లను పోలీసులు ముందస్తు అరెస్టు చేయడం సరికాదని మాజీ సర్పంచ్‌లు పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశాలు ముగిసే లోపు సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు చెల్లించకపోతే రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. బోధన్, సాలూర మండలాల సర్పంచ్‌లను ఉదయం 6 గంటల సమయంలో అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించడం సరికాదన్నారు. సర్పంచ్‌లకు రావాల్సిన పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రావాల్సిన బిల్లులు అందక మాజీ సర్పంచ్‌లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గ్రామాల్లో ప్రస్తుతం సర్పంచ్‌లు లేనందున ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ కమిటీల్లో మాజీ సర్పంచ్‌లకు స్థానం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు సిర్ప సుదర్శన్, కోర్ప గంగాధర్, హన్స, ఖాజాపూర్ తదితర గ్రామాల మాజీ సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.



ఏర్గట్ల పోలీసుల అదుపులో మాజీ సర్పంచ్‌లు



బోధన్ మండలంలో..

ఇసుక అక్రమ రవాణాను కట్టడి చేయాలి



కోటగిరిలో మాట్లాడుతున్న ఏసీపీ శ్రీనివాస్

కోటగిరి, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): కోటగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో ఇసుక, మొరంతో పాటు చట్టవ్యతిరేక కార్యకలాపాలను అరికట్టాలని బోధన్ ఏసీపీ శ్రీనివాస్ సిబ్బందికి సూచించారు. కోటగిరి పోలీస్ స్టేషన్‌ను సోమవారం ఆయన తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. కొత్తగా చేరిన సిబ్బందికి పలు సూచనలు చేశారు. కానిస్టేబుళ్లతో మాట్లాడుతూ కొత్తగా విధుల్లో చేరిన వారు సక్రమంగా విధులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో రుద్రూరు సీఐ కృష్ణ, ఎస్‌ఐ సందీప్ తదితరులున్నారు.

అడ్డగోలుగా మెడికల్ దందా!

- కానరాని ఫార్మాసిస్టులు
- ఔషధ దుకాణాల్లో నిబంధనలు కరువు
- అమాయకుల ప్రాణాలతో చెలగాటం
- పత్తా లేని నియంత్రణ అధికారులు



7

ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు నిర్వహణ భారం

- నిధులు రాక ఇబ్బందులు
- మౌలిక సదుపాయాలు లేక అవస్థలు పడుతున్న విద్యార్థులు
- ప్రాక్టికల్స్ నిర్వహణకూ నిధుల మంజూరు కష్టమే

నిజామాబాద్ అర్బన్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ జూనియర్ కళాశాలలు నిర్వహణ నిధులు లేక సతమతమవుతున్నాయి. పేద విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. మారుమూల ప్రాంతాల్లో ఉన్నత విద్య కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లలేని విద్యార్థులకు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం మండల కేంద్రాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేసింది. పేద మధ్య తరగతి విద్యార్థులకు ఉచిత విద్యను అందించేందుకు ఏర్పాటైన జూనియర్ కళాశాలలు క్రమేపీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా పూర్వ వైభవాన్ని కోల్పోతున్నాయి. కళాశాలల్లో నిత్యావసరాలు, ఇతరత్రా ఖర్చులకు నిధులు విడుదల చేయాల్సిన ప్రభుత్వం గత మూడేళ్లుగా నిధులను విడుదల చేయకపోవడంతో కళాశాలల నిర్వహణ ఇబ్బందికరంగా మారుతోంది. 6 నెలలకో సారి ఇచ్చే నిధులు కళాశాలల నిర్వహణకు ఏ మాత్రం సరిపోకపోవడంతో ప్రిన్సిపాళ్లు తమ సొంత డబ్బులతో చాక్‌పీస్‌లు, ఇతరత్రా అవసరాలకు ఖర్చు చేస్తున్నారు. ఫిబ్రవరిలో నిర్వహించే ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణకు నిధులు మాత్రం ఇంకా విడుదల కాలేదు. కళాశాలల్లో ఇప్పటి నుంచే ప్రయోగాలు చేద్దామన్నా కెమికల్స్ లేక విద్యార్థులు ప్రాక్టికల్స్ ప్రాక్టీస్ చేయలేకపోతున్నారు. జిల్లాలో 15 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉండగా మొదటి సంవత్సరం, ద్వితీయ సంవత్సరం కలిపి 6,300 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ఇందులో మొదటి సంవత్సరం విద్యార్థులు 2,935 మంది కాగా ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు 3,330 మంది ఉన్నారు. గతంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులు స్పెషల్ ఫీజు చెల్లించే వారు. ఆర్ట్స్ విద్యార్థులు రూ. 500, సైన్స్ విద్యార్థులు రూ. 800 ఆ ఫీజుల ద్వారా కళాశాలల నిర్వహణ సక్రమంగా జరిగేది. కానీ 2015 నుంచి ప్రభుత్వం విద్యార్థులకు ఉచిత విద్యను అందించాలని నిర్ణయం తీసుకోవడంతో విద్యార్థులు కళాశాలలకు ఎలాంటి ఫీజులు చెల్లించడం లేదు. ప్రస్తుతం కళాశాలల నిర్వహణకు విద్యార్థుల సంఖ్యను బట్టి ఒక్కో విద్యార్థికి రూ.25 చొప్పున సంవత్సరానికి ప్రభుత్వం ఇస్తోంది. కానీ ఆ నిధులు కూడా 6 నెలలకో సారి వస్తుండడంతో కళాశాలల నిర్వహణ ప్రిన్సిపాళ్లకు ఇబ్బందిగా మారుతోంది. చిన్న చిన్న అవసరాలకు ప్రిన్సిపాళ్లు తమ జీతాల నుంచి ఖర్చు చేసే పరిస్థితి ఉంది.

నిధులు విడుదల కాక ఇబ్బందులు

కళాశాలల్లో విద్యార్థుల సంఖ్యను బట్టి ఒక్కో విద్యార్థికి రూ.25 చొప్పున ఏడాదికి ప్రభుత్వం అందజేస్తోంది. కానీ ఆ నిధులు విడుదల చేయడంలో ప్రభుత్వం ఆలస్యం చేస్తోంది. గతంలో 3 నెలలకో సారి విడుదల చేయగా ప్రస్తుతం 6 నెలలు దాటినా ఆ నిధులు విడుదల కాకపోవడంతో రోజువారి కళాశాలల నిర్వహణ కష్టంగా ఉంటుంది. కళాశాలలను శుభ్రం చేసేందుకు చీపుర్లు, ప్రస్తుత కరోనా పరిస్థితుల్లో సానిటైజర్లు, రిజిస్టర్‌లు, చాక్‌పీస్‌లు, డస్టర్‌లు, చిన్న చిన్న మరమ్మతులు చేయడం కూడా నిధుల లేమి కష్టంగా మారుతోంది. ప్రభుత్వ పాఠశాలలకు చిన్న పాఠశాలలకైతే రూ. 50వేలు, పెద్ద పాఠశాలలకు రూ. లక్ష వరకు, డిగ్రీ కళాశాలల నిర్వహణకు ప్రభుత్వం ద్వారా నిధులు వస్తున్నా జూనియర్ కళాశాలలకు మాత్రం అరకొర నిధులే వస్తున్నాయి.

మౌలిక సదుపాయాలు లేక ఇబ్బందులు

ప్రస్తుతం కార్పొరేట్ వసతులు ఉన్నా విద్యార్థులు రాలేని పరిస్థితుల్లో చాలీచాలని వసతులు ఉన్న ప్రభుత్వ కళాశాలలకు విద్యార్థులు వచ్చేందుకు ఆసక్తి చూపడం లేదు. జిల్లాలో 15 ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు సొంత భవనాలు ఉన్న మౌలిక వసతులు మాత్రం లేవు. జిల్లాలో చాలా వరకు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు డ్యూయల్ బెంచీలు లేవు. టాయిలెట్ల నిర్వహణ, మంచి నీటి సౌకర్యం లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. వాచ్‌మెన్‌లు, అటెండర్లు లేక కళాశాలల నిర్వహణ కష్టంగా ఉంటుంది. భీంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1200 మంది విద్యార్థులు ఉండగా 8 తరగతి గదులు ఉన్నాయి. డ్యూయల్ బెంచీలు కూడా లేవు. మోర్తాడ్ కళాశాలలో చాలా కళాశాలలో మరుగుదొడ్లు, మూత్రశాలల నిర్వహణ కష్టంగా ఉంటుంది. అదనపు తరగతి గదులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఇది వరకు కళాశాలల్లో మంచినీటి సౌకర్యం కోసం ఏర్పాటు చేసిన ఆర్‌వోఆర్ ప్లాంట్లు పని చేయకపోవడంతో విద్యార్థులు స్వచ్ఛమైన తాగునీరు తాగలేని పరిస్థితి ఉంది. స్థానికంగా గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల ద్వారా అందజేసే నల్లా నీళ్లు తాగే పరిస్థితి ప్రభుత్వ కళాశాలల్లో ఉంది.




జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల

ప్రాక్టికల్స్ నిర్వహణకు ఇంకా రాని నిధులు

ఫిబ్రవరిలో ప్రాక్టికల్స్ పరీక్షలు నిర్వహించేందుకు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తుండగా నిర్వహణకు మాత్రం ఇంకా నిధులు విడుదల కాలేదు. గత విద్యా సంవత్సరం నిర్వహించిన ప్రాక్టికల్స్‌కు సంబంధించిన నిధులు విడుదల కాకపోగా ఈ ఏడాది నిర్వహణకు కూడా ఇంకా నిధుల విడుదలపై స్పష్టత లేదు. ప్రాక్టికల్స్ పరీక్షలకు సంబంధించి ఎలాంటి ల్యాబ్ మెటీరియల్ పంపకపోగా అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రయోగ పరీక్షల నిర్వహణకు సరిపడా పరికరాలు లేని పరిస్థితి నెలకొంది. కొత్త పరికరాలు, లవణాలు, రసాయనాలు పాతవాటినే వాడుతున్నారు. పాత పరికరాలతో ప్రభుత్వ కళాశాల విద్యార్థులు ప్రాక్టికల్స్ చేయలేకపోతున్నారు. ప్రైవేటు కళాశాలలతో పోల్చితే ప్రభుత్వ కళాశాలల ల్యాబ్‌ల్లో అరకొర వసతులతో విద్యార్థులు తక్కువ మార్కులను పొందుతున్నారు.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తా..

• రవికుమార్, డీఐఈవో



ప్రభుత్వ కళాశాలల నిర్వహణకు నిధుల కొరత ఉంది. అయినప్పటికీ ఎక్కడా కూడా విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూస్తున్నాం. నిధుల విషయంలో ఇప్పటికే ఉన్నతాధికారులకు నివేదిక ఇచ్చాం. ప్రభుత్వం నుంచి నిధులు విడుదల కావల్సి ఉంది. నిధుల కోసం ఎదురు చూస్తున్నాం.

సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

● ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు

ఎల్లారెడ్డి, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు అన్నారు. సోమవారం అసెంబ్లీలో ఎల్లారెడ్డి సెగ్మెంట్ ప్రజల తరఫున సీఎంకు అభినందనలు తెలిపారు. తెలంగాణ తల్లి విగ్రహం రాష్ట్ర సెక్రెటేరియట్‌లో ఏర్పాటు చేయాలన్న సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు. చాలా మంచి నిర్ణయం అని కొనియాడారు.

108 అంబులెన్స్ సేవలు ప్రారంభం



డోంగ్లి పీహెచ్‌సీకి చేరుకున్న అంబులెన్స్

మద్నూర్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఆపద సమయంలో రోగులను ఆస్పత్రులకు చేరవేసి అపార సంజీవనిగా పేరుగాంచిన 108 అంబులెన్స్ డోంగ్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రభుత్వం మంజూరు చేసిందని జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతారావు 108 అంబులెన్స్ సేవలను ప్రారంభించినట్లు వైద్యురాలు శ్రీలేఖ తెలిపారు. రోడ్డు ప్రమాదాలు, ఏవైనా అనుకోని సంఘటనలు జరిగినప్పుడు బాధితులకు సత్వరమే అత్యవసర వైద్య సేవలు అందిస్తూ వారి ప్రాణాలను కాపాడటానికి 108 ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో అత్యవసర సేవల కోసం 108 ఉపయోగించుకోవాలని కోరారు.

ఇసుక డంప్ సీజ్

కోటగిరి, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): రుద్రూరు మండలంలోని రాయకూర్ శివారులో అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంప్‌ను సోమవారం ఆర్ఐ నజీర్ సీజ్ చేశారు. రాయకూర్ శివారులో ఇసుకను అక్రమంగా డంప్ చేసి టిప్పర్‌లో నింపుతున్నారన్న సమాచారం మేరకు సీజ్ చేశామన్నారు.

నిర్మాణ పనులు నాణ్యతగా చేపట్టాలి

● మున్సిపల్ చైర్మన్



మురికి కాలువ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్

ఎల్లారెడ్డి, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): మురికి కాలువల నిర్మాణ పనులను నాణ్యతగా నిర్మించాలని మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ అన్నారు. సోమవారం మున్సిపాలిటీలోని వివిధ వార్డులలో నిర్మిస్తున్న మురికి కాలువల నిర్మాణాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణ పనులు పూర్తి చేయాలని అదే విధంగా పనుల నిర్మాణాల్లో పనులు పూర్తి చేయాలని, అదేవిధంగా పనుల నిర్మాణాల్లో నాణ్యతగా చేపట్టాలని సూచించారు. ఆయనతో పాటు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మద్యం తాగొద్దన్న భార్యను హతమార్చిన భర్త

● నిందితుడి రిమాండ్



వివరాలు వెల్లడిస్తున్న సీఐ

ముప్కాల్, డిసెంబరు9 (ఆంధ్రజ్యోతి): తరచూ మద్యం తాగి గొడవపడుతున్నాడన్న భర్తను మద్యం తాగద్దని చెప్పిన భార్యను పదునైనా రాడ్డుతో హతమర్చిన జంగ రాజు గంగారాంను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు ఆర్మూర్ రూరల్ సీఐ శ్రీధర్‌రెడ్డి తెలి పారు. సోమవారం బాల్కొండ పోలీస్ స్టేషన్‌లో ఆదివారం జరిగిన హత్య వివరాలను ఎస్సై నరేష్ నరేష్ తో కలిసి వెల్లడించారు. మహరాష్ట్ర నాందేడ్ జిల్లా బిల్కోనికి చెందిన రాజు శివకళ(30) బతుకుదెరువు వన్నెల్ (బి)లోని వ్యవసాయ కూలిగా పని చేస్తూ జీవిస్తున్నారు. గత ఆరు నెలలుగా రాజు మద్యానికి బానిసై తరచు భార్యతో గొడవపడేవాడు. శనివారం రోజు లాగే ఇద్దరు భోజనం చేసి నిద్రించారు. ఆదివారం తెల్లవారు జామున విచక్షణ రహితంగా దాడి చేయగా అక్కడికక్కడే మృతి చెందింది. రాజు బయట నుంచి గడియపెట్టి పరారయ్యాడు. మద్యం మాన్పించేందుకు జరిగిన గొడవ కారణంగా హత్య చేసినట్టు రాజు పోలీసుల విచారణలో ఒప్పుకున్నాడు. నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్టు ఆయన పేర్కొన్నారు.

మద్యం మత్తులో డయల్ 100కు కాల్ చేసిన వ్యక్తికి రెండు రోజుల జైలు

నవీపేట, డిసెంబరు9 (ఆంధ్రజ్యోతి): మద్యం మత్తులో తరచుగా డయల్ 100కు కాల్ చేస్తున్న మండలంలోని బినోలకు చెందిన బోసి హన్మాండ్లుకు సోమవారం కోర్టు రెండు రోజుల జైలుశిక్ష విధించిందని ఎస్సై వినయ్ తెలిపారు. మద్యం సేవించి తరుచుగా హన్మాండ్లు డయల్ 100కు కాల్ చేస్తున్నాడని ఈ విషయంపై పలుమార్లు అతనిని కుటుంబ సభ్యులకు అప్పగించినప్పటికీ పద్ధతి మార్చుకోలేదని అన్నారు. దీంతో అతనిపై న్యూసెన్స్ కేసు నమోదు చేయగా సోమవారం స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ రెండు రోజుల జైలుశిక్ష విధించారని ఎస్సై తెలిపారు.

దాబా, హోటల్ యజమానులకు..

బోధన్‌రూరల్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని దాబా, హోటల్ యజమానులు సమయపాలన పాటించకపోవడంతో సోమవారం వారికి కోర్టులో హాజరుపర్చగా రెండు రోజుల జైలుశిక్ష న్యాయమూర్తి విధించారని పట్టణ సీఐ వెంకట నారాయణ తెలిపారు. ఆదివారం రాత్రి పట్టణంలోని హోటళ్లు, దాబాల్లో ఆకస్మిక తనిఖీలు చేయగా రాత్రి సమయంలో సమయానికి మించి జై కిసాన్ దాబా, చాందిని దాబా, స్ప్రింగ్ బేకరి హోటళ్ల తెరిచి ఉంచడంతో వారిపై కేసులు నమోదు చేసి సోమవారం కోర్టులో హాజరుపర్చగా రెండు రోజుల జైలుశిక్ష న్యాయమూర్తి విధించారన్నారు. హోటల్ యజమానులు తప్పకుండా సమయపాలన పాటించాలని, ప్రభుత్వ నియమ, నిబంధనల మేరకు నడుచుకోవాలని లేనియెడల కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

అగ్ని ప్రమాద బాధితులను ఆదుకోవాలి

మెండోర, డిసెంబరు9(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో ఇటీవల అగ్ని ప్రమాదంలో గృహాలు పూర్తిగా దగ్ధమైన బాధిత కుటుంబాలను ఆదుకోవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి దాసరి మూర్తి డిమాండ్ చేశారు. సోమవారం ఉమ్మడి జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నారా గౌడ్‌తో కలిసి నిజామాబాద్ కలెక్టరేట్ ప్రజావాణిలో జాయింట్ కలెక్టరేట్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కా ర్యదర్శి దాసరి మూర్తి మాట్లాడుతూ ఇటీవల అగ్నిప్రమాదంలో అగ్ని ప్ర మాద బాధితులు తక్కల్ల సాయన్న, గొల్ల దేవేందర్, గొల్ల గంగామల్లు, గుండేటి శ్రీనివాస్‌ల గృహాలు కరెంటు సర్క్యూట్ షాక్ తగిలి గృహాలు పూర్తిగా దగ్ధమయ్యాయని, సుమారు రూ.25లక్షల వరకు ఆస్తి నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. యాదవ సామాజికవర్గానికి చెందిన దేవమల్లు, గొర్లు కొనుక్కోవడానికి నాలుగు లక్షల భద్రపర్చుకోగా డబ్బులు సైతం అగ్ని ప్రమాదంలో కాలి బూడిద అయ్యాయని, ఆ కుటుంబాలను ప్రభుత్వపరంగా ఆదుకొని డబుల్ బెడ్ రూంలు, నాలుగు కుటుంబాలకు రూ.25లక్షల ఆర్థికసాయం చేసి గొర్ల కొనుగోలు కోసం దాచుకున్న డబ్బులు కాలిబుడిద అయిన కుటుంబాన్ని ఆదుకోవాలని బీసీ సంక్షేమ సంఘం నాయకులు కోరారు.

ఘనంగా సోనియా జన్మదిన వేడుకలు



నందిపేటలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు



కోటగిరిలో కేక్ కట్ చేస్తున్న ఏనుగు రవీందర్ రెడ్డి



డొంకేశ్వర్‌లో..

నందిపేట, డిసెంబరు9(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ప్రదాత సోనియాగాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో కేక్‌కట్ చేసి ఒకరినొకరు తినిపించుకున్నారు.ప్రత్యేక రాష్ట్రం కోసం విద్యార్థుల బలిదానాలు ఎక్కువ కావద్దని, ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత సోనియా గాంధీకే దక్కుతుందని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మంద మహిపాల్, నాయకులు పిప్పెర సాయిరెడ్డి, యుసుఫ్, దమ్మయి శీను, గోజ్జి రాజేందర్, దేవిదాస్‌గౌడ్, వైఎస్.గంగాధర్, వెంకటేష్, మాన్పూర్ భూమేష్, తెడ్డిగారి నిఖిల్, తదితరులు పాల్గొన్నారు.

మాక్లూర్: మండలంలోని మానిక్‌బండార్ చెక్క వద్ద సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవిప్రకాష్, మాక్లూర్ సొసైటీ అధ్యక్షుడు అశోక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పీర్‌సింగ్, వైస్‌చైర్మన్ శేఖర్, ఇమ్రాన్, సికిందర్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని అంబేద్కర్‌చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం సోనియాగాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సాయిబాబాగౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నెల్‌దేవి లావణ్య శ్రీనివాస్, వైస్‌చైర్మన్ షేక్ మున్న, కౌన్సిలర్‌లు, తదితరులు పాల్గొన్నారు.

మెండోర: మండల కేంద్రంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు మహమ్మద్‌సలీం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు గుండోజి రవి,సోముల రాజన్న,మౌలానా,లింగన్న, వరిగడ్డి రవి,గంగయ్య, దేవరాజ్, ప్రమోద్,అనిల్,భూమేష్, రమేష్ పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి: మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు సుంకెట రవి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నర్సయ్య, వైస్‌చైర్మన్ సుంకెట బుచ్చన్న, గ్రామశాఖ అధ్యక్షుడు నీమ్మ ప్రసాద్, బుచ్చిమ ల్లయ్య ఆధ్వర్యంలో జన్మదిన కేక్ కట్ చేసి పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొమ్ముల రవీందర్, సింగిరెడ్డి శేఖర్, పాషా, దులూరి కిషన్, అజారుద్దీన్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

రెంజల్: 60ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి, అఖిత భారత కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను సోమవారం మండల కేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు మొబిన్ ఖాన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మొబిన్ ఖాన్ మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్ర కలను సాకారం చేసి తెలంగాణ ప్రజల చిరకాల కోరికను నెరవేర్చిన తెలంగాణ తల్లి సోనియా గాంధీ అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాములు, సాయిబాబా గౌడ్, ధనుంజయ్, సాయరెడ్డి, జావీదోద్దీన్, కుర్మె శ్రీను, సురేందర్ గౌడ్, రవి,అగ్గు వెంకటి,ఎంఎల్ రాజు, యూత్ కాంగ్రెస్ బోధన్ అధ్యక్షుడు కార్తీక్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కిరణ్, సాయాగౌడ్, కృష్ణ, సల్మాన్, సురేష్, క్రాంతి కుమార్, పాల్గొన్నారు.

ధర్పల్లి: ధర్పల్లి మండల కేంద్రంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను సోమవారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు జన్మదిన కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆర్మూర్ చిన్నబాల్‌రాజ్, సింగిల్‌విండో చైర్మన్ మల్లికార్జున్, చెలిమెల నర్సయ్య, చెలిమెల శ్రీనివాస్, లాల్‌సింగ్, సురేందర్ గౌడ్, పోతరాజు, లింగ్యనాయక్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి: జక్రాన్‌పల్లిలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను సోమవారం కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు జన్మదిన కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిన్నారెడ్డి, మండల ప్రధానకార్యదర్శి వసంత్ రావు, జిల్లా ప్రధానకార్యదర్శి లక్ష్మణ్, అర్గుల్ సింగిల్‌విండో చైర్మన్ ఆర్మూర్ గంగారెడ్డి, మైనారిటీ అధ్యక్షుడు అక్బర్, మైనారిటీ యూత్ ప్రెసిడెంట్ నియమిత్‌అలీ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేష్, మాజీ సర్పంచ్‌లు బాలకిషన్, కిషన్‌నాయక్, మాజీఎంపీటీసీ రూపాల గంగారెడ్డి, కాంగ్రెస్ నాయకులు మల్లేష్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, తొర్లికొండ వినోద్, కలిగోట గంగాధర్, కొలిప్యాక్ బాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మోర్తాడ్: మండల కేంద్రంలోని ప్రజా నిలయంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం సోనియాగాంధీ కేక్ కట్ చేసి మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌డీసీసీ డైరెక్టర్ మోత్కు భూమన్న, జిల్లా కార్యదర్శి గిర్మాజీగోపి, ఎఎంసీ డైరెక్టర్‌లు మహిపాల్‌రెడ్డి, నవీద్, దేవన్న, కాంగ్రెస్ పార్టీ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అడ్వాల మనోజ్, ఎస్సీసెల్ అధ్యక్షుడు ఆనంద్, మైనారిటీ నాయకులు సల్మాన్, నసీర్, గడ్డం అనిల్, గంగుల నవీన్, గడపటి రమేష్, తక్కురి సతీష్, శివరెడ్డి, శంకర్, హర్షద్, తదితరులు పాల్గొన్నారు.

బోధన్‌రూరల్: తెలంగాణ రాష్ట్ర ప్రదాత సోనియా గాంధీ అని ఉద్యమ సమయంలో తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత ఆమెకే దక్కుతుందని బోధన్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చీల శంకర్ అన్నారు. సోమవారం సాలూర మండల కేంద్రంలో ఏఐసీసీ నాయకురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 4కోట్ల ప్రజల లక్ష్యసాధన కోసం పార్లమెంట్‌లో తెలంగాణ రాష్ట్ర బిల్లును పాస్ చేయించిందని ఆమె చేసిన సహకారాలు, అభివృద్ధిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ అల్లె జనార్ధన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అల్లె రమేష్, నాగరాజు, వహీద్, లక్ష్మణ్, శివ,భాస్కర్, బుద్దె లక్ష్మణ్, విహారి తదితరులు పాల్గొన్నారు.

ఏర్గట్ల: మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద సోమవారం సోనియా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో బాల్కొండ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆడెం గంగాప్రసాద్, గడ్డం జీవన్, పన్నాల నర్సారెడ్డి, బద్ధం లింగారెడ్డి, ముస్కు మోహన్, పెద్దిరెడ్డి రవి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

డొంకేశ్వర్: మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యకమంలో మండల అధ్యక్షుడు భూమేష్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ భరత్‌రెడ్డి, మారంపల్లి లిఫ్ట్ చైర్మన్ బోజారెడ్డి, దత్తాపూర్ చైర్మన్ రమణ, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు దేగం గంగారెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ సుమన్, గణేష్‌గౌడ్, శ్యామ్‌గౌడ్, సుద్ద చిన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

నవీపేట: ఏఐసీసీ నాయకురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను సోమవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ వద్ద కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. అనంతరం స్టేషన్ ఏరియా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఆర్మూర్‌రూరల్: ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామంలో సోమవారం సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంకాపూర్ శివారులో సదానందరెడ్డి వృద్ధాశ్రమంలో సోనియాగాంధీ జన్మదిన కేక్ కట్ చేసి వృద్ధులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు వినోద్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మోహన్, రమేష్, నర్సారెడ్డి, సృజన్, ముఖీం, తదితరులు పాల్గొన్నారు.

ముప్కాల్: ముప్కాల్, బాల్కొండ మండలాల్లో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. పార్టీ అధ్యక్షుడు కేక్ కట్ చేసి ఒకరినొకరు స్వీట్లు పంచుకున్నారు. 60ఏళ్ళ ఆకాంక్ష తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిందని ముప్కాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మగ్గిడి ముత్యం అన్నారు. ఈ కార్యక్రమంలో జైడి చందరవి, చిన్నారెడ్డి, సాగర్, సాగర్‌రెడ్డి, ముస్కు మోహన్, మగ్గిడి ముత్యం, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వర్ని: వర్ని మండలంలోని కూనిపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలలో విద్యార్థుల మధ్య కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ రాజారెడ్డి, మాజీ ఎంపీటీసీ సాయాగౌడ్, సొసైటీ మాజీ చైర్మన్ కృష్ణారెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కోటగిరి: తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చిన ఏఐసీసీ నాయకురాలు సోనియా గాంధీకే దక్కుతుందని మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. పొతంగల్ మండల కేంద్రంలో సోమవారం సోనియా గాంధీ 77వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సోనియా గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

● కోటగిరిలో

కోటగిరి మండల కేంద్రంలో సోమవారం ఏఐసీసీ నాయకురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ఏనుగు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సోనియా గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన ఘనత సోనియా గాంధీకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి విండో అధ్యకులు సునీల్ కుమార్, మాజీ ఎంపీటీసీ గంగాదర్ రావు దేశ్‌ముఖ్, బీర్కూర్ మాజీ జడ్పీటీసీ సతీష్, నాయకులు వహీద్, యాదుల్, చోటేమియా తదిరతులు పాల్గొన్నారు.

● రుద్రూరులో

రుద్రూరు మండల కేంద్రంలో సోమవారం సోనియా గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ ప్రాంగణంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలు, ఆశయాలను సోనియా గాంధీ నెరవేర్చారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇందూరి చంద్రశేఖర్, తోట అరుణ్ కుమార్, నితిన్ పటేల్, మహేష్, ప్రవీణ్, సంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

మోస్రా: చందూర్, మోస్రా మండల కేంద్రాల్లో సోమవారం ఏఐసీసీ నాయకురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మోస్రా, చందూర్ మండలాల కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాల్గొన్నారు.



అంకాపూర్ ఆశ్రమంలో అన్నదానం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



చందూర్‌లో ..



ముప్కాల్‌లో..

సిద్దులగుట్టపై ప్రత్యేక పూజలు

పెర్కిట్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని నవనాథ సిద్దుల గుట్టపై ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా శివాలయంలో పంచామృతం భక్తులు అభిషేకాలు నిర్వహించారు. నందీశ్వర మహరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పల్లకిసేవలో భక్తులు ఆర్మూర్ భజన మండలి సభ్యులు పాల్గొని నృత్యాలు చేస్తూ భజనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బి.సుమన్, పీసీ.గంగారెడ్డి,ద మల్లయ్య, భోళ్ల ఆనంద్, కొంత మురళీ, పొద్దుటూరి చరణ్‌రెడ్డి, ప్రశాంత్‌గౌడ్, రవి పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయాలని ధర్నా



తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

ఆర్మూర్‌రూరల్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): గత ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు పల్లపు వెంకటేష్, కూతడి ఎల్లయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిన ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు చేయడంలేదని విమర్శించారు. ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చి మౌళిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం ఆర్మూర్ డివిజన్ కమిటీ సభ్యులు భూమేశ్వర్, కుల్‌దీప్‌శర్మ, ఓంకార్, గంగామణి, వెంకటనారాయణ, షాజిద్‌ఖాన్, పద్మ, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆవులను అక్రమంగా తరలిస్తున్న వాహనం పట్టివేత

నందిపేట, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): మండల మండలంలోని చింరాజ్‌పల్లి కమాన్ వద్ద అక్రమంగా ఆవులను తరలిస్తున్న వాహనాన్ని పోలీసులు పట్టుకున్నారు. గ్రామంలోని కమాన్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా (టీఎస్07వీఈ5271) నెంబర్ గల అశోక్ లీలాండ్ వాహనాన్ని తనిఖీ చేయగా అందులో రెండు ఆవులు, రెండు గేదెలు ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్నట్టు పోలీసులు గుర్తించారు. దీంతో ఆ వాహనాన్ని సీజ్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అక్రమంగా పశువులను తరలిస్తున్న ఎస్‌కే ఆదిల్, మహమ్మద్ మక్బూల్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై ఎ.హరిబాబు తెలిపారు.



కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

శ్మశాన వాటిక భూమి కబ్జాను నిలిపివేయాలని కలెక్టర్‌కు ఫిర్యాదు

మోస్రా,డిసెంబరు9(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 901లో ఉన్న ఓ వర్గానికి చెందిన శ్మశాన వాటిక కబ్జాకు గురవుతుందని గ్రామస్థులు సోమవారం నిజామాబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్వం నుండి మోస్రా గ్రామ పంచాయతీ ఆధీనంలో ఉండేదని దానిని అప్పట్లో ముస్లిం శ్మశాన వాటిక కోసం కేటాయించగా షేక్ ఖాదర్ హుస్సేన్ అనే వ్యక్తి పేరు మీద గ్రామ ప్రజలు, మజీద్ కమిటీ సభ్యులు కలిసి రిజిస్ట్రేషన్ చేయించడం జరిగిందని, ఇప్పుడు వారి వారసులు తహసీల్దార్‌తో కలిసి శ్మశాన వాటిక భూమి రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారని అట్టి రిజిస్ట్రేషన్ ప్రక్రియని ఆపాలని గ్రామస్థులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.ఈ విషయంలో మోస్రా తహసీల్దార్‌ని సంప్రదించగా ఎలాంటి స్పందన లేదని గ్రామస్థులు సోమవారం జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేసి ఇట్టి స్థలాన్ని వేరే వాళ్ల పేరుతో రిజిస్ట్రేషన్ కాకుండా యథావిధిగా ఉంచాలని కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు.

మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య

నవీపేట,డిసెంబరు9(ఆంధ్రజ్యోతి): మండలంలోని శివతండాకు చెందిన గొండ బాబు(30)అనే వ్యక్తి మద్యానికి బానిసై సోమవారం ఉరి వేసుకున్నాడని ఎస్సై వినయ్ తెలిపారు. కూలీ పని చేసుకుని జీవించే బాబు కొంతకాలంగా మద్యానికి బానిసయ్యాడని అన్నారు. ఈ నెల 5న రాత్రి బాగా మద్యం తాగి భార్య మమతపై దాడి చేశాడని దీంతో అదే రాత్రి ఆమె తన ఇద్దరు కూతుళ్లను తీసుకుని తన పుట్టింటికి వెళ్లిపోయిందని అన్నారు. సోమవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరు లేని సమయంలో చీరతో బాబు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని, భార్య మమత ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఆస్పత్రిలో మహిళా డాక్టర్‌ను నియమించాలి

భీమ్‌గల్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో మహిళా డాక్టర్‌ను నియమించాలని పీవోడబ్ల్యు పీవైఎల్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం భీమ్‌గల్ ప్రభుత్వ ఆస్పత్రి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పీవో డబ్ల్యు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గోదావరి, ప్రగతీ శీల యువజన సంఘం పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు అనీస్, పీవోడబ్ల్యు జిల్లా ఉపాధ్యక్షురాలు సత్తెమ్మ, జిల్లా నాయకులు నర్సక్క,ఆర్మూర్ డివిజన్ అధ్యక్షురాలు రమ, డివిజన్ నాయకురాలు నడ్పి లక్ష్మీ, సీపీఐఎంఎల్ నాయకులు రాజేశ్వర్ ఉన్నారు.

గోసంగి కాలనీలో గుడిసె దగ్ధం

ధర్పల్లి, డిసెంబరు9 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో గల గోసంగి కాలనీలో సోమవారం తెల్లవారు జామున నివాసపు గుడిసె దగ్ధం కాగా అందులో ఉన్న నగదు, వంట సామాగ్రి, తదితర వస్తువులు అగ్నికి ఆహుతయ్యాయి. గ్రామానికి చెందిన సాయవ్వ ఇద్దరు మనవరాళ్లతో పూరి గుడిసెలో నివాసముంటుంది. సోమవారం తెల్లవారు జామున మంటలు ఒక్కసారిగా చెలరేగడంతో గుడిసెకు నిప్పంటుకొంది. గుడిసెలో ఉన్న సాయవ్వ తన మనవరాళ్లతో కలిసి బయటకు పరుగెత్తుతూ కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు వచ్చి మంటలను ఆర్పారు. అప్పటికే గుడిసెలో ఉన్న బియ్యం, నగదు, రెండు గ్రాముల బంగారం కాలిబుడిదయ్యాయి. తమను నిరుపేద కుటుంబామని ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధితులు కోరారు. సంఘటనా స్థలాన్ని ఆర్ఐ రాజేశ్వర్ పరిశీలించి పంచనామా నిర్వహించారు. రూ.40వేల వరకు ఆస్తినష్టం జరిగినట్టు అంచనా వేశారు. బాధితులను ఎంపీపీ సారిక హన్మంత్‌రెడ్డి, పరామర్శించారు.

పంచాయతీ కార్యదర్శులపై ఒత్తిడి తగ్గించాలి

● తెలంగాణ సంఘం జిల్లా అధ్యక్షుడు రెబ్బ సుమన్

ధర్పల్లి, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): పంచాయతీ కార్యదర్శుల పని ఒత్తిడి తగ్గించి దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షుడు రెబ్బ సుమన్ డిమాండ్ చేశారు. సోమవారం ధర్పల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బాలకృష్ణ కార్యదర్శుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస్, సాయికుమార్, దిలీప్, కార్తిక్, గంగాధర్, , ఇలియాస్, రాజేందర్, మండలంలోని కార్యదర్శులు పాల్గొన్నారు.

సీఎం కప్ క్రీడా పోటీల స్థల పరిశీలన

భీమ్‌గల్‌రూరల్, డిసెంబరు9(ఆంధ్రజ్యోతి): మండలంలోని బాబాపూర్ గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మంగళవారం నుంచి బుధవారం వరకు సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో సంతోష్‌కుమార్ తెలిపారు. సోమవారం బాబాపూర్ గ్రామంలో పాఠశాలలో క్రీడా స్థలాన్ని పరిశీలించారు. ఈ క్రీడా పోటీలో ఉదయం ప్రారంభమవుతాయని విద్యార్థులు సకాలంలో హాజరుకావాని కోరారు.

నేడు మెండోరలో సీఎం కప్ మండల స్థాయి క్రీడలు

మెండోర, డిసెంబరు9(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో మండల స్థాయి సీఎం కప్ క్రీడలు జరగనున్నాయని మండల విద్యాధికారి శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మండలంలో పాఠశాలల క్రీడాకారులు మంగళవారం ఉదయం 9 గంటల మైదానంలో రిపోర్టు చేయాలని, క్రీడాకారులు ఆధార్‌కార్డు తప్పనిసరి తీసుకొని రావాలని కోరారు.

వేల్పూర్‌లో..

వేల్పూర్: మండలకేంద్రంలోని మినీస్టేడియంలో ఈనెల 10నుంచి సీఎం కప్ మండలస్థాయి క్రీడలు నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో బాలకిషన్ తెలిపారు. ఈనెల 10, 11, 12తేదీల్లో ఈ క్రీడలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, అథ్లెటిక్స్ వంటి క్రీడల్లో మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొనాలని కోరారు.

పచ్చలనడ్కుడలో వైభవంగా మల్లన్న జాతర

భక్తి

వేల్పూర్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పచ్చలనడ్కుడలో గ్రామ శివారులో మల్లన్నస్వామి జాతర, రథోత్సవం గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సోమవారం వైభవంగా నిర్వహించారు. రథాన్ని రంగురంగుల బంతి పూలతో అందంగా అలంకరించారు. ప్రతీ యేటా వంతుల వారీగా వస్తున్న ఆనవాయితీలో భాగంలో ఈసారి గ్రామానికి చెందిన యాదవసంఘం సభ్యులు మల్లన్నస్వామి ఆలయం చుట్టూ ఐదుసార్లు డప్పువాయిద్యాల మధ్య రథాన్ని తిప్పారు. అంతకుముందు పోతరాజుల నృత్యాలు, విన్యాసాలు అందరినీ అలరింపజేశాయి. భక్తులు బాజా భజంత్రీల నడుమ మల్లన్నస్వామి దేవునికి నైవేద్యాలు సమర్పించారు. మల్లన్నస్వామి ఆలయం వద్ద వందలాది మంది భక్తులు బారులు తీరి మొక్కులు తీర్చుకున్నారు. రథం కర్రకు చివరి భాగంలో తాడుతో ఏర్పాటు చేసిన ఊయలపై మల్లన్నస్వామి భక్తుడు కూర్చుని ఉండగా డప్పువాయిద్యాల మధ్య తిప్పడం ఈ జాతరలో ఆకర్షణగా నిలిచింది. జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం గ్రామాభివృద్ధి కమిటీ వారు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ ఉత్సవాలలో వివిధ పార్టీల నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, వివిధ సంఘాల ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.


పచ్చలనడ్కుడ మల్లన్న జాతరలో రథాన్ని లాగుతున్న భక్తులు

ఆర్మూర్‌లో ముగిసిన రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలు

క్రీడా సమాచారం!!


మెదక్ బాలుర జట్టుకు ప్రథమ బహుమతి అందజేస్తున్న దృశ్యం

ఆర్మూర్‌రూరల్, డిసెంబరు9(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మూడు రోజుల పాటు కొనసాగిన రాష్ట్రస్థాయి 68వ స్కూల్ గేమ్స్ సాఫ్ట్‌బాల్ అండర్ -17 బాలబాలికల టోర్నమెంట్ సోమవారం ముగిసింది. ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన స్థానిక ఎస్సై గోవింద్ విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు పట్టుదలతో ఆడి జాతీయ స్థాయిలో రాణించేందుకు కృషి చేయాలన్నారు. పాఠశాల పూర్వవిద్యార్థిగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రావడం సంతోషంగా ఉందన్నారు. ఓడిన క్రీడాకారులు నిరుత్సాహం చెందకుండా విజయం కోసం శ్రమించాలన్నారు. అదే విధంగా మహారాష్ట్రలో జరగనున్న జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలలో తెలంగాణ జట్టును ప్రథమ స్థానంలో నిలపడానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి నాగమణి, హెచ్‌ఎం లక్ష్మీనర్సయ్య, మల్లేష్‌గౌడ్, గంగామోహన్, మోహన్‌దాస్, శ్యామ్‌సుందర్‌శర్మ, సుజాత, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

టోర్నీలో విజేతలు వీరే..

ఆర్మూర్‌లో జరిగిన రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో బాలుర విభాగంలో మెదక్ జట్టు ప్రథమ స్థానంలో నిలవగా, నిజామాబాద్ జట్టు ద్వితీయ, ఆదిలాబాద్ జట్టు తృతీయస్థానంలో నిలిచాయి. బాలికల విభాగంలో మహబూబ్‌నగర్ జట్టు ప్రథమ స్థానంలో నిలవగా, నిజామాబాద్ జట్టు ద్వితీయ, ఆదిలాబాద్ జట్టు తృతీయ స్థానంలో నిలిచాయి.

జిల్లా బేస్ బాల్ సీనియర్ మహిళా జట్టుకు మూడో స్థానం

● క్రీడాకారులను అభినందించిన బేస్ బాల్ ప్రతినిధులు


బేస్‌బాల్ పోటీల్లో తృతీయ స్థానం సాధించిన క్రీడాకారులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

డిచ్‌పల్లి, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 6నుంచి 8వరకు జగిత్యాల జిల్లాలో నిర్వహించిన ఇంటర్ డిస్టిక్ బేస్‌బాల్ టోర్నమెంట్‌లో నిజామాబాద్ జిల్లా మహిళా జట్టు మూడో స్థానం లభించిందని, అసోసియేసన్ అధ్యక్షుడు మధుసుదన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి వినోద్‌లు తెలిపారు. సోమవారం మహిళల జట్టు ట్రోఫీని అందించిన తెలంగాణ బేస్‌బాల్ అసో సియేషన్ ప్రధాన కార్యదర్శి శ్వేత, కోషాధికారి డా.కృష్ణలు బహమతులు ప్రదానం చేశారు. జిల్లా జట్టును వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి మల్లేశ్ గౌడ్, ప్రభాకర్‌రెడ్డి, మర్కంటి గంగామోహన్ సాఫ్ట్‌బాల్ అకాడమీ కోచ్ నరేశ్, మౌనిక, క్రీడాకారిణి అర్చన, వ్యాయామ ఉపాధ్యాయురాలు జ్యోత్స్న, శ్రీలీలలు విద్యార్థినిని అభినందించారు.

ఇంటర్ కాలేజ్ అథ్లెటిక్స్ వాలీబాల్ పోటీలు

తెలంగాణ వర్సిటీ పరిధిలోని ఇంటర్ కాలేజ్ అథ్లెటిక్స్ మెన్, ఉమెన్ చాంపియన్ షిప్ పోటీలు ఈ నెల 11న ఉదయం 9గంటలకు 12న 10గంటలకు వాలీబాల్ మెన్, ఉమెన్ పోటీలు నిర్వహిస్తామని స్పోర్ట్స్ డైరెక్టర్ డాక్టర్ బాలకిషన్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ డాక్టర్ నేత తెలిపారు. ఈ పోటీలకు వర్సిటీ పరిధిలోని డిగ్రీ, పీజీ కళాశాలల విద్యార్థులు అర్హులని తెలిపారు. ఆసక్తి గల వారు ఫిజికల్ డైరెక్టర్‌ను సంప్రదించాలని వారు కోరారు.

నందిపేటలో మండల స్థాయి అథ్లెటిక్స్ పోటీలు



విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

నందిపేట, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో సోమవారం ట్రస్మా, నిజామాబాద్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్, ఒలంపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో నందిపేట, డొంకేశ్వర్ మండలాలకు చెందిన ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో డొంకేశ్వర్, నందిపేట మండలానికి చెందిన సుమారు 14ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొని వారి వారి ప్రతిభను కనబర్చారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు మండల విద్యాధికారి అవదుత గంగాధర్, ఎస్సై ఎ.హరిబాబు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా మండల అధ్యక్షుడు చుక్కబొట్ల దేవన్న, జిల్లా ప్రధానకార్యదర్శి గోజూరి అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బండ పోచమ్మ బోనాలు


బజార్‌కొత్తూర్‌లో పోతరాజుల విన్యాసాలు

నందిపేట, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బజార్ కొత్తూర్ గ్రామంలో సోమవారం బండ పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోతరాజుల విన్యాసాలు, శివశక్తుల ప్రదర్శన అందరినీ ఆకట్టుకున్నాయి. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ముందుగా పండితుల వేదమంత్రాల మధ్య బండపోచమ్మ విగ్రహావిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా హోమం, ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించారు. భక్తులు మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ సభ్యులు, గ్రామ కమిటీ సభ్యులు, తదితరులు ఉన్నారు.

నేటి నుంచి గజ్జెలమ్మ జాతర

వర్ని, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): వర్ని మండలం తగిలేపల్లి గ్రామంలో మంగళ, బుధవారాల్లో గజ్జెలమ్మ జాతర ఉత్సవాలు జరుగుతాయని గ్రామ కమిటీ అధ్యక్షులు గుజ్జ శంకర్, విండో ఉపాధ్యక్షులు తొంట శంకర్‌లు తెలిపారు. మంగళవారం గ్రామ దేవతలకు డప్పు చప్పుళ్ల, గజ్జెలమ్మ ఆలయం పూజలు, రథోత్సవం, బుధవారం జాతర ఉత్సవాలు జరుగుతాయని తెలిపారు. రెండు రోజుల పాటు గ్రామంలో రేణుకా మాతదేవి నాటకం ప్రదర్శన ఉంటుందని నిర్వాహకులు కుర్మ బాలయ్య, ఈడిగి సాయిలు తెలిపారు.

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

● జిల్లా విద్యాశాఖ అధికారి రాజు

రామారెడ్డి, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని కామారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి రాజు పేర్కొన్నారు. రామారెడ్డి మండలం ఉప్పల్ వాయి గ్రామ శివారులో ఇటుక బట్టీ సమీపంలో సోమవారం డీఈవో ఆవాస ప్రాంత పాఠశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లేబర్ అసిస్టెంట్ కమిషనర్ కోటేశ్వర్లు, జిల్లా సెక్టోరియల్ అధికారి వేణు శర్మ, మండల విద్యా వనరుల అధికారి నిట్టపు ఆనంద రావు, సీఆర్పీ మహ్మద్, ఇటుక బట్టి యజమాని గోవింద్, విద్యా వలంటీర్ స్వప్న పాల్గొన్నారు.

పేదలకు అందుబాటులో 108


అంబులెన్స్‌ను ప్రారంభిస్తున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్‌గౌడ్

నాగిరెడ్డిపేట, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ పేద ప్రజలకు అత్యవసర సమయాల్లో అందుబాటులో ఉండేందుకు ప్రభుత్వం 108 అంబులెన్స్‌ను మంజూరు చేసిందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీధర్‌గౌడ్ తెలిపారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రభుత్వం మంజూరు చేసిన 108 అంబులెన్స్‌ను సోమవారం ఆయన ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రజిత వెంకటరామిరెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామారెడ్డి - మెదక్ జిల్లాల సరిహద్దు మండలమైన నాగిరెడ్డిపేట మండలంలో 108 అంబులెన్స్ లేక రోగులు, మండల ప్రజలు ఎన్నో అవస్థలు పడ్డారన్నారు. మండలంలో ఏదైనా రోడ్డు ప్రమాదం జరిగినా, గర్భిణులకు ఆసుపత్రులకు తరలించాలన్నా అత్యవసర సమయాల్లో మండలంలో 108 వాహనం లేక పోవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారని తెలిపారు. మండలానికి 108 అంబులెన్స్ కావాలని ఎమ్మెల్యే మదన్‌మోహన్ దృష్టికి తీసుకెళ్లగా ఎమ్మెల్యే కృషి ఫలితంగా ప్రభుత్వం వెంటనే మండలానికి 108 అంబులెన్స్‌ను మంజూరు చేసిందని ఆయన తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల నిరుపేద ప్రజలు ఈ 108 అంబులెన్స్‌ను అత్యవసర సమయాల్లో ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. అనంతరం ఆయన నాగిరెడ్డిపేట మండలానికి 113 కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులు మంజూరు కాగా, కాంగ్రెస్ మండల నాయకులతో కలిసి లబ్ధిదారుల ఇంటికి వెళ్లి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రజిత వెంకట్రాంరెడ్డి, తాండూర్ సొసైటీ అధ్యక్షుడు గంగారెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు రాంచంద్రారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కిష్టయ్య, సురేందర్ గౌడ్, ఇమాం, ఠాగూర్, నర్సింహారెడ్డి, పర్వత్‌రావు, షాహెద్ పాష, ఫారూక్, స్థానిక రెవెన్యూ సిబ్బంది, పీహెచ్‌సీ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అడ్డగోలుగా మెడికల్ దందా!

ఆంధ్రజ్యోతి పరిశీలన

● కానరాని ఫార్మాసిస్టులు ● ఔషధ దుకాణాల్లో నిబంధనలు కరువు
● అమాయకుల ప్రాణాలతో చెలగాటం ● పత్తా లేని నియంత్రణ అధికారులు


నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఔషధ దుకాణం

తాడ్వాయి, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు గ్రామాల్లో మెడికల్ దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది. అన్ని దందాల్లో కెల్లా మెడికల్ దందా లాభసాటిగా నడుస్తుంది. కొందరు ధనార్జనే ధ్యేయంగా గ్రామాల్లో ఇష్టారీతిన మందుల షాపులు నడిపిస్తున్నారు. అమాయకుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. అనుభవం లేని ఆర్‌ఎంపీలు, పీఎంపీలు అడ్డగోలుగా మందులు రాస్తూ అమాయకుల జేబులు ఖాళీ చేస్తున్నారు. ప్రతీ చిన్న విషయానికి కూడా యాంటీ బయోటిక్ మందులు రాస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. కొన్ని గ్రామాల్లో నైతే ఏకంగా డాక్టర్లే ఫార్మసిస్టుల అవతారం ఎత్తి మందుల ను విక్రయిస్తున్నారు. మెడికల్ షాపుల్లో ఫార్మసిస్టులు ఒక రైతే అమ్మేవారు ఇంకొకరు ఉంటున్నారు. ఇంత జరుగుతున్నా ఔషధ దుకాణాల్లో నిబంధనలు కూడా పాటించడం లేదు. కొన్ని గ్రామాల్లో ఆర్‌ఎంపీ, పీఎంపీలు ఇష్టారీతిన మందులు ఇవ్వడంతో ప్రజలకు ప్రాణాలకే ముప్పు వాటిల్లుతుందని అంటున్నారు. మండలంలో కొన్ని మందుల దుకాణాలలో నిషేధిత మందులను కూడా విక్రయిస్తున్నారని ప్రజలు బహిరంగంగానే చెబుతున్నారు. మండల అధికారులు తనిఖీలు చేసినా లెక్క చేయడం లేదు. గ్రామాల్లో ఆర్‌ఎంపీలు, పీఎంపీలు అడ్డగోలుగా దండుకుంటున్నారు. మందుల దుకాణాల్లో చీటీలు లేకుండానే ఔషధాలు విక్రయిస్తున్నారు. ఇదంతా అధికారుల కనుసన్నల్లోనే నడుస్తుందని అనుకుంటున్నారు. ఇదంతా చూస్తూ ఔషధ నియంత్రణ అధికారులు కన్నెత్తి చూడడం లేదు. అధికారులు స్పందించి బినామి ఔషధ దుకాణాలపై, అలాగే గ్రామాల్లో ఉన్న అనుభవంలేని ఆర్‌ఎంపీ, పీఎంపీ లపై తగు చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

పెండింగ్ బిల్లులు రాక జడ్పీ ఉద్యోగుల ఇబ్బందులు

● జీపీఎఫ్‌కు దరఖాస్తు చేసుకున్నా మంజూరు కాని బిల్లులు

జర దేఖో!!

ఖిల్లా, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): పెండింగ్ బిల్లులు మంజూరుకు నోచుకోక పోవడంతో జిల్లా పరిషత్ ఉద్యోగులు ఇబ్బందులకు గురవుతున్నారు. తమ వేతనాల నుంచి ప్రతీ నెల 5వేల నుంచి 15వేల వరకు జీపీఎఫ్ చెల్లింపులు చేసుకుంటున్నారు. అత్యవసర సమయాల్లో అవి ఉపయోగపడతాయని భావించి జీతం నుంచి తమ ఖాతాల్లో జమ చేస్తున్నారు. అయినా ప్రభుత్వం ద్వారా బిల్లులు మంజూరు కాకపోవడంతో నానా అవస్థలు పడుతున్నామని జిల్లా పరిషత్ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో దరఖాస్తు చేసుకున్న కొన్ని రోజులకే బిల్లులు మంజూరు అయ్యేవి. కాని గత కొంతకాలంగా ఈ బిల్లులు మంజూరు కావడం లేదని ఉద్యోగులు తెలిపారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో సుమారు 20 మందికి పైగా వివిధ విభాగాల ఉద్యోగులు పని చేస్తున్నారు. వీరు తమ తమ అత్యవసర పనుల కోసం బిల్లుల మంజూరు కోసం దరఖాస్తులు చేసుకుని నెలల తరబడి ఎదురుచూస్తున్నా బిల్లులు మంజూరు కావడం లేదు. జీపీఎఫ్‌లో ఫైనల్ బిల్లులు, పార్ట్ ఫైనల్ బిల్లులు, రుణాలు బిల్లులు పెండింగ్‌లో ఉండడం వల్ల సకాలంలో ఏ పని చేసుకోలేక పోతున్నామని ఉద్యోగులు బాధపడుతున్నట్లు తెలిసింది. అదేవిధంగా జిల్లా పరిషత్ ఉద్యోగులతో పాటు ఆ శాఖ పరిధిలోకి వచ్చే ఉపాధ్యాయులు, మండల పరిషత్ కార్యాలయ ఉద్యోగులు సైతం నానా అవస్థలు పడుతున్నారు.

ప్రభుత్వం మారినా తప్పని తిప్పలు

గత ప్రభుత్వం పదేళ్ల పాటు మంజూరు చేయని జీపీఎఫ్ బిల్లులను కొత్త ప్రభుత్వం మంజూరు చేసి ఆదుకుంటుందని ఉద్యోగులు భావించారు. కానీ కొత్త ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయినా బిల్లులు రాక పోవడంతో వారి ఆశలు ఆవిరయ్యాయి. దీంతో అత్యవసర పనులకు ఉద్యోగులు దూరంగా ఉంటున్నారు. ముఖ్యంగా శుభకార్యాలు లాంటితో పాటు వివిధ అత్యవసర పనులు చేసుకోలేక పోతున్నారు.



వీసీ చాంబర్ ఎదుట ఆందోళన చేస్తున్న విద్యార్థులు

వీసీ చాంబర్‌ను ముట్టడించిన ఏబీవీపీ నాయకులు

డిచ్‌పల్లి, డిసెంబరు9 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ వర్సిటీలో సోమవారం ఏబీవీపీ వర్సిటీ శాఖ కార్యదర్శి అమృత్‌చారి ఆధ్వర్యంలో పరిపాలన భవనంలో వీసీ చాంబర్‌ను ముట్టడించి ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వీసీ యాదగిరిరావుకు వ్యతిరేకంగా నినాదాలుచేశారు. అమృత్‌చారి మాట్లాడుతూ వర్సిటీలో వైఫై సౌకర్యాం సక్రమంగా లేని కారణంగా విద్యార్థులు ఆన్‌లైన్ తరగతుల వినడానికి ఇబ్బందులు పడుతున్నారని, మరోవైపు పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు అవస్థలు పడుతున్నారని వీసీకి విన్నవించారు. ఇప్పటివరకు వీసీ, రిజిస్ట్రార్‌లకు వైఫై పునరుద్ధరణ చేయాలని వినతిపత్రాలు ఎన్నోసార్లు అందజేసిన బుట్టదాఖలు చేశారని మండిపడ్డారు. విద్యార్థుల ఆందోళన నేపథ్యంలో మూడురోజుల్లో వైఫై సౌకర్యం ఏర్పాటు చేయిస్తామని వీసీ యాదగిరిరావు విద్యార్థులు హామీ ఇవ్వడంతో ఆందోళనను విద్యార్థులు విరమించారు. కార్యక్రమంలో ఏబీవీపీ వర్సిటీ నాయకులు సమీర్, మోహన్, నవీన్, అక్షయ్, శ్రీను, అశోక్, సుమిర్, మధు పాల్గొన్నారు.

'టీయూలో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలి'

డిచ్‌పల్లి, డిసెంబరు9 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ యూనివర్సిటీలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుచేయాలని పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో సోమవారం వర్సిటీ కళాశాల ఎదుట సోమవారం ప్లకార్డులతో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుచేయాలని డిమాండ్ ఉన్నా ప్రభుత్వపెద్దలు, పాలకులు పట్టించుకోవడం లేదని నిరసన వ్యక్తంతెలిపారు. ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల లేక పేద కుటుంబాల విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నరని అన్నారు. ఈ ఆందోళన కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు అక్షయ్, నిఖిల్, బిందు, రాకేశ్,రాజేందర్, రవీందర్, కార్తిక్, శ్రీజ, పాల్గొన్నారు.

ప్రజాసమస్యలను పరిష్కరించాలి

సుభాష్‌నగర్, డిసెంబరు9 (ఆంధ్రజ్యోతి): ప్రజాసమస్యల పరిష్కారం పట్ల రాష్ట్రప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలని సీపీఐ(ఎం) జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్‌బాబు అన్నారు. జిల్లాకేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో సోమవారం నిరసన వ్యక్తంచేశారు. అనంతరం ఆర్డీవో కార్యాలయ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరునెలల క్రితం అంగన్‌వాడీలో పనిచేసిన టీచర్లకు, ఆయాలకు రిటైర్‌మెంట్ ప్రకటించి వారికి ఇస్తామన్నా రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌ను, పెన్షన్‌ను ఇవ్వకపోవడంతో వృద్ధాప్యంలో అనారోగ్యాలపాలై ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలుచేయాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు నర్సయ్య, రాములు, క్రిష్ణ, దినేష్, తదితరులు పాల్గొన్నారు.

'రైతు ధర్నాను విజయవంతం చేయాలి'

సుభాష్‌నగర్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయ అనుబంధ రంగాలకు తగిన నిధులు ఇవ్వాలని, రైతాంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ డిసెంబరు 18న నిర్వహించే రైతు ధర్నాను విజయవంతం చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య పిలుపునిచ్చారు. జిల్లాకేంద్రంలోని ఐఎఫ్‌టీయు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగ సమస్యలను పరిష్కరించడంలో విఫలమ వుతున్నాయన్నారు. ఈనెల 18న ధర్నా చౌక్‌లో రైతుధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రైతు ఉద్యమానికి ఇచ్చిన లిఖితపూర్వ హామీలను అమలుచేయాలని, విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించాలని అన్నారు. ఉద్యమం సందర్భంలో రైతులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలన్నారు. ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన రైతు కుటుంబాలను ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో దేశెట్టి సాయిరెడ్డి, సాయిలు, అగ్గు ఎర్రన్న, బాబురావు, బుచ్చన్న, తదితరులున్నారు.

నేడు సీఎం కప్ క్రీడాపోటీలు

డిచ్‌పల్లి, డిసెంబరు9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఖిల్లా డిచ్‌పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నేటి నుంచి డిసెంబరు 12 వరకు సీఎం కప్ క్రీడాపోటీలు అథ్లెటిక్స్, వాలీబాల్, ఖోఖో, కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు హెచ్‌ఎం సీతయ్య సోమవారం తెలిపారు.

కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే

డిచ్‌పల్లి, డిసెంబరు9 (ఆంధ్రజ్యోతి): కలెక్టర్ ఆదేశాల మేరకు మెంట్రాజ్‌పల్లిలో పంచాయతీ కార్యదర్శి శ్రవన్, కారోబార్ అనీఫుద్దిన్ ఇందిరమ్మ ఇళ్ల ఎంపికకు సర్వే నిర్వహించారు. దారిద్ర్య రేఖకు దిగువ ఉన్న వారి వివరాలు నమోదు చేసుకున్నారు. అర్హులైన వారికే ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.



మెంట్రాజ్‌పల్లిలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే నిర్వహిస్తున్న దృశ్యం

తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధీ

● సోనియాగాంధీ జన్మదిన వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు



రక్తదానం చేస్తున్న యువకులు



రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

నిజామాబాద్ అర్బన్, డిసెంబరు 9: తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన తల్లి సోనియాగాంధీఅని, ప్రతీ క్షణం ప్రజల గురించి ఆలోచించే గొప్ప వ్యక్తిత్వం ఆమె సొంతమని రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్, జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో సోనియాగాంధీ జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. నుడాచైర్మన్ కేశవేణు, గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డిరాజరెడ్డి, శేఖర్‌గౌడ్‌తో కలిసి కేక్‌కట్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో ఇప్పుడు ఉన్న రాజకీయాల్లో ఉన్నతమైన ఆశయాలతో ముందుకు వెళ్తున్న గొప్ప వ్యక్తి సోనియాగాంధీ అని గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ ప్రతిరోజు దేశ అభివృద్ధి కోసం ఆమె కృషి చేస్తున్నారన్నారు. తెలంగాణా కేవలం సోనియాగాంధీతోనే సాధ్యమైందని, ఆమెకు మనమంతా రుణపడి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం రెడ్‌క్రాస్ సొసైటీలో ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు వేణురాజ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జావెద్‌అక్రమ్, విపుల్‌గౌడ్, బొబ్బిలిరామకృష్ణ, బంటుబలరాం, శ్రీనివాస్, తదితరులున్నారు.

డిచ్‌పల్లిలో..

డిచ్‌పల్లి: సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా యూత్ కాంగ్రెస్ రూరల్ మండల ఉపాధ్యక్షుడు మహమ్మద్ ఇర్ఫాన్ డిచ్‌పల్లి సీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణీ చేసిన అనంతరం కేక్‌కట్ చేశారు. ఈ సందర్భంగా ఇర్ఫాన్, డిచ్‌పల్లి యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చౌకి వెంకటేశ్‌లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సోనియమ్మ ఎంతో కృషి చేసిందన్నారు. వచ్చే స్థానికసంస్థల ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి అధిక స్థానాలు గెలుపొందేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు సాజీద్, సాగర్, కాంతరావు, అలీం, ప్రదీప్, చింటు, సుమన్, రహీం, సాయిలు, మోహన్, ప్రసాద్, పాల్గొన్నారు.

మోపాల్‌లో..

మోపాల్: సోనియాగాంధీ జన్మదిన వేడుకలను సోమవారం మండలంలోని ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. మండలంలోని తాణకుర్దు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థుల సమక్షంలో మాజీ సర్పంచ్ జలందర్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా జరిపారు. కేక్‌కట్ చేసి విద్యార్థులకు పండ్లపంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



సిరికొండలో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

సిరికొండలో..

సిరికొండ: యూపీఏ మాజీ చైర్‌పర్సన్ ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా సిరికొండలో గల తెలంగాణ చౌరస్తాలో చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాకారం రవి పూలమాల వేశారు. కేక్ కట్ చేసి కార్యకర్తలకు. ప్రజలకు పంచిపెట్టారు. కార్యక్రమంలో ఎర్రన్న, పీఏసీఎస్ అధ్యక్షుడు గంగాధర్, రాములు నాయక్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ముత్తెన్న, పంపత్‌రెడ్డి, నర్సారెడ్డి, ఆసీఫ్, సామెల్, మల్లేష్, యువజనకాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్,ఉపాధ్యక్షుడు జీవన్, తదితరులున్నారు.

నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో

ప్రజాపాలన ముగింపు ఉత్సవాలు



ముగింపు ఉత్సవాల్లో పాల్గొన్న మున్సిపల్ ఉద్యోగులు

సుభాష్‌నగర్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): నగర పాలకసంస్థ ఆధ్వర్యంలో సోమవారం ప్రజాపాలన ముగింపు ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. డిసెంబరు 1 నుంచి 9 రోజులపాటు ప్రజాపాలన వారోత్సవాలను నిర్వహించి ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ముగింపు ఉత్సవాల్లో భాగంగా నగరంలోని కలెక్టరేట్ మైదానానికి ఉద్యోగులంతా ర్యాలీగా చేరుకుని ఉత్సవాల్లో పాల్గొన్నారు. నగరంలోని జోన్-4 కార్యాలయం నుంచి ఉద్యోగులు, పులాంగ్ చౌరస్తానుంచి బడాబజార్ నుంచి మున్సిపల్ కార్యాలయం నుంచి ఉద్యోగులు ర్యాలీగా వచ్చి పాత కలెక్టరేట్ మైదానానికి చేరుకున్నారు. అందరూ ఒక్కచోట చేరి జాతీయ గీతాలాపన చేశారు. కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ శంకర్, డిప్యూటీ కమిషనర్ రాజేంద్రకుమార్, డీఈ మురళీ మోహన్, మెప్మా అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు సెల్‌ఫోన్ల అప్పగింత

ఖిల్లా, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): వివిధ కారణాలతో పోగొట్టుకున్న ఎనిమిది మంది సెల్‌ఫోన్లను అదనపు డీసీపీ (అడ్మిన్) బస్వారెడ్డి బాధితులకు సోమవారం తన కార్యాలయ చాంబర్‌లో అప్పగించారు. పోగొట్టుకున్న సెల్‌ఫోన్ల వివరాలను బా ధితులు సంబంధిత పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయగా వారిని సీఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి స్వాధీనం చేసుకుటన్నట్లు చెప్పారు. సెల్‌ఫోన్లను గుర్తించడంలో ప్ర తిభ కనబర్చిన మహిళా కానిస్టేబుల్ సుష్మను అభినందించారు. ఈ సందర్భంగా అ దనపు డీసీపీ బస్వారెడ్డి మాట్లాడుతూ ప్రజలు సెల్‌ఫోన్లను జాగ్రత్తగా ఉండాలన్నా రు. రద్దీగా ఉన్న ప్రదేశాల్లో అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు.



ఎన్నికైన నూతన కార్యవర్గం

బాపూజీ వచనాలయ అధ్యక్షుడిగా భక్తవత్సలం

నిజామాబాద్‌అర్బన్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): బాపూజీ వచనాలయ అధ్యక్షుడిగా భక్తవత్సలం(డీల్లీ) రెండవ సారి గెలుపొందారు. ఆదివారం అర్ధరాత్రి వరకు హోరాహోరిగా జరిగిన ఎన్నికల్లో భక్తవత్సలం ప్యానల్ గెలుపొందింది. బాస రాజేశ్వర్ అధ్యక్ష పదవికి భక్తవత్సలంతో పోటీ పడగా భక్తవత్సలం భారీ మెజార్టీతో గెలుపొందారు. ఉపాధ్యక్షులుగా దేవిదాస్, అశోక్, కార్యదర్శిగా మీసాల సుధాకర్‌రావ్, కోశాధికారిగా గంగాధర్, సంయుక్త కార్యదర్శులుగా సాంబయ్య, దత్తాత్రి, కార్యవర్గ సభ్యులుగా లక్ష్మంరెడ్డి, కోషారిజగన్, ఆమండ్‌విజయ్, పులగం హన్మాండ్లు, ఆరెట్టి లక్ష్మీనారాయణ, సంపత్, మహిపాల్‌రెడ్డి, అనిల్‌రెడ్డి, రుద్రప్రతాప్, గోవింద్, మోహన్ గెలుపొందారు. తమపై నమ్మకంతో తమప్యానల్‌ను గెలిపించిన ప్రతీ సభ్యుడికి ధన్యావాదాలు తెలిపారు. బాపూజీ వచనాలయానికి పూర్వవైభవం తీసుకెచ్చేందుకు కృషి చేస్తామన్నారు.

ఆర్టీసీ ఏసీ బస్సుల్లో 10శాతం రాయితీ

సుభాష్‌నగర్, డిసెంబరు9(ఆంధ్రజ్యోతి): టీజీ ఆర్టీసీ బస్సులలో ఏసీ బస్సులకు టిక్కెట్‌చార్జీపై 10శాతం రాయితీ కల్పించనున్నట్లు నిజామాబాద్ రీజియన్ అధికారి జోత్స్న తెలిపారు. ఈ రాయితీ ఏసీ స్లీపర్, ఏసీ సీటర్, రాజధాని బస్సులకు వర్తిస్తుందని పేర్కొన్నారు. 10శాతం రాయితీని అన్నిఏసీ బస్సుల ద్వారా అన్ని రూట్లలో వర్తిస్తుందని తెలిపారు.

'అక్రమ అరెస్టులు చేయడం నియంతపాలనకు నిదర్శనం'

సుభాష్‌నగర్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో అక్రమ అరెస్టులు చేయడం నియంతపాలనకు నిదర్శనంగా నిలుస్తుందని జడ్పీ మాజీ చైర్మన్ దాదన్నగారి విఠల్ అన్నారు. జిల్లాకేంద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీకి వెళ్లకుండా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను అరెస్టుచేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అరెస్టు చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును డిమాండ్ చేస్తూ నవంబర్ 29న కేసీఆర్ ప్రారంభించిన ఆమరణ నిరాహారదీక్ష యావత్ దేశాన్ని కదిలించిందన్నారు. 11రోజుల దీక్ష ఢిల్లీ పీఠాన్ని కదిలించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును ప్రారంభిస్తున్నామని ప్రకటించేలా చేసిందన్నారు. డిసెంబర్ 9ని విజయదివాస్‌గా జరుపుకుంటున్నామన్నారు. తెలంగాణ విగ్రహ రూపకల్పన 2007 సంవత్సరంలో కొన్నినెలలపాటు కవులు, కళాకారులు, మేధావులు, పండితులతో చర్చించి రూపకల్పన చేయడం జరిగిందని అప్పుడు అటు కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉందన్నారు. అప్పుడు నచ్చిన తెలంగాణ తల్లి విగ్రహం ఇప్పుడు ఎందుకు నచ్చడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ అమ్మను తెచ్చి తెలంగాణ తల్లి విగ్రహం అంటున్నారన్నారు. అంతకుముందు పార్టీ కార్యాలయం ఆవరణలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు సత్యప్రకాష్, నీలగిరి రాజు, తెలంగాణ శంకర్, కరిపె రాజు, కురేషి, మీసాల శంకర్, భూపతి, మల్లేశం, విజయ్, సాదిక్, తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న జడ్పీ మాజీ చైర్మన్

లంచం అడిగే అధికారులపై ఫిర్యాదు చేయాలి

ఖిల్లా, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): లంచం అడిగే అధికారులపై భయపడకుండా ఫిర్యాదు చేయాలని అవినీతి నిరోధక శాఖ డీఎస్పీ శేఖర్‌గౌడ్ ప్రజలను కోరారు. అవినీతిని అంతం చేయడానికి ప్రజలు ఆ శాఖాధికారులతో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఉద్యోగుల్లో అవినీతిని నియంత్రించడానికి ఈనెల 3 నుంచి వారోత్సవాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈవారం రోజుల పాటు వివిధ కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించినట్లు చెప్పారు. ఈ ఏడాదిలో ఉమ్మడి జిల్లా పరిధిలో మొత్తం పది వరకు కేసులు నమోదు అయినట్లు వివరించారు. ఇందులో కొందరికి శిక్షలు సైతం పడినట్లు వెల్లడించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పనులు చేయడంలో సంబంధిత శాఖాధికారులు జాప్యం చేయడం కాని, డబ్బులు డిమాండ్ చేయడం కాని చేస్తే వెంటనే 1064 టోల్‌ఫ్రీ నంబరుకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వపరమైన సేవలు అందించేందుకు ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇస్తుందనే విషయాన్ని గుర్తు ఉంచుకుని ప్రజలకు పనులు చేయాలని అధికారులకు సూచించారు. ప్రజలుసైతం అవినీతి అధికారులను పట్టించడంలో ధైర్యంగా ముందుకు రావాలని తెలిపారు.

'అరెస్టులు అప్రజాస్వామికం'

మోపాల్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనుల నిధులను ఇవ్వాలని కోరినందుకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తమను అరెస్టులు చేయించుకోవడం అప్రజాస్వామికమని బీఆర్ఎస్ పార్టీకి చెందిన తాజా మాజీ సర్పంచ్‌లు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రకమిటీ పిలుపుమేరకు సోమవారం సర్పంచ్‌ల సంఘం ఆధ్వర్యంలో ప్రగతి భవన్ ముట్టడి చేపట్టగా కార్యక్రమానికి సర్పంచ్‌లను వెళ్లనివ్వకుండా ఉండేందుకు పోలీసులు ముందస్తుగా అరెస్టుచేసి మోపాల్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారని మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు సిద్ధార్థ తెలిపారు. మంచిప్ప, సిర్పూర్, చిన్నాపూర్, కులాస్‌పూర్, ఠాణాకుర్దు, సింగంపల్లి గ్రామాల మాజీ సర్పంచ్‌లను పీఎస్‌కు తరలించారు.

సిరికొండలో..

సిరికొండ, డిసెంబరు9 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లో తలపెట్టిన ఆందోళన కార్యక్రమానికి వెళ్లకుండా మండలానికి చెందిన బీఆర్ఎస్ మాజీసర్పంచ్‌లను సోమవారం సిరికొండ పోలీసులు అరెస్టులు చేశారు. అనంతరం వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు. అరెస్టుఅయిన వారిలో సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు కొండపూర్ మాజీ సర్పంచ్ పొడేండ్ల రమేష్, న్యావనంది మాజీ సర్పంచ్ కన్క శ్రీనివాస్ చీమన్‌పల్లికి చెందిన బీఆర్ఎస్ నాయకులు క్యాతం శివారెడ్డి ఉన్నారు.

ఆర్టీసీని వేధిస్తున్న డ్రైవర్ల కొరత

(ఐదవ పేజీ తరువాయి)

నిజామాబాద్ డిపో-2లో 20మంది, కామారెడ్డి డిపోలో 26మంది, బాన్సువాడ డిపోలో 35మంది, బోధన్ డిపోలో 33మంది, ఆర్మూర్ డిపోలో 20మంది డ్రైవర్లు తక్కువగా ఉన్నారు. మొత్తంగా 161మంది డ్రైవర్లు తక్కువగా ఉన్నారు. దీంతో డిపోలలో ఉన్న అధికారులు రోజువారిగా డ్రైవర్ల కొరత తీవ్రంగా వేదిస్తుండడంతో బస్సులను ఎలా నడపాలో తెలియని పరిస్థితి ఎదుర్కొంటున్నారు. ప్రతిరోజు ఉన్నతాధికారులు డ్రైవర్ల కోసం డబుల్‌డ్యూటీలు చేయమని బతిమిలాడి డ్యూటీలు చేయిస్తున్నారు. డబుల్ డ్యూటీలు చేయకపోతే బస్సులు నడిపే పరిస్థితి కనపడడం లేదు. ఒక్కొక్క డిపోలో సుమారు 20మందికిపైగా డ్రైవర్లు తక్కువగా ఉండడంతో దాదాపు 20 బస్సులను నడపడం ఇబ్బందిగా మారుతుంది. దీనికోసం ఆర్టీసీ యాజమాన్యం డ్రైవర్లకు డబ్బుల ఆశచూపి డబుల్ డ్యూటీ చేయిస్తుంది. గతంలో డబుల్‌డ్యూటీలు చేస్తే 600 రూపాయలు ఇచ్చేవారు. ప్రస్తుతం డబుల్‌డ్యూటీలు చేస్తే వెయ్యి రూపాయలు వేతనం ఇస్తున్నారు. దీంతో డ్రైవర్లు సైతం డబ్బులకు ఆశపడి తమ ఆరోగ్యాన్ని లెక్కచేయకుండా డబుల్‌డ్యూటీలను చేస్తున్నారు.

డ్రైవర్ల నియామకం ఎప్పుడో ?.

నిజామాబాద్ రీజియన్ వ్యాప్తంగా డ్రైవర్ల కొరత వేధిస్తుండడంతో డ్రైవర్ల నియామకం కోసం ఆర్టీసీ అధికారులు ఎదురుచూస్తున్నారు. వీరితోపాటు పనిభారం పడుతున్న డ్రైవర్లు కూడా కొత్త డ్రైవర్ల నియామకం చేస్తే తమపై భారం తగ్గుతుందని చూస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత ఆర్టీసీలో నూతన విధానాలను అవలంభించింది. మహాలక్ష్మీ పథకంతోపాటు ఎలక్ట్రిక్ బస్సులు తదితర పథకాలను ప్రవేశపెట్టారు. దీంతోపాటు ఆర్టీసీలో నియామకాలను చేపడుతున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. మంత్రి ప్రకటనతో డ్రైవర్ల కొరత తీరుతుందనుకున్న అధికారులు ఇప్పటి వరకు నియామకాలు చేపట్టకపోవడంతో ఆందోళనలో ఉన్నారు. ఇప్పటికైనా డ్రైవర్ల కొరత తీర్చేందుకు ఆర్టీసీ డ్రైవర్ల నియామకాలను చేపట్టాలని కోరుతున్నారు.

డ్రైవర్ల కొరతను అధిగమిస్తాం జోత్స్న, నిజామాబాద్ రీజియన్ మేనేజర్



నిజామాబాద్ రీజియన్ పరిధిలో కొంతమేర డ్రైవర్ల కొరత ఉంది. డ్రైవర్ల కొరతను అధిగమించేందుకు నివేదికను ఉన్నతాధికారులకు అందించాం. ఇప్పటికి ఉన్న డ్రైవర్లతో ఎటువంటి సమస్యలు లేకుండా అన్ని రూట్లలో ప్రయాణికులకు ఇబ్బ ందులు లేకుండా బస్సులను నడుపుతున్నాం. డిపోల వారిగా డ్రైవర్ల కొరతపై యాజమాన్యానికి నివేదిక అందించాం. త్వరలోనే ఈ సమస్యను పరిష్కరించేందుకు ఉన్నతాధికారులు చర్యలు చేపట్టనున్నారు.

తిర్మన్‌పల్లిలో యువకుడి అదృశ్యం

ఇందల్వాయి, డిసెంబరు9 (ఆంధ్రజ్యోతి): ఇందల్వాయి మండల కేంద్రంలోని తిర్మన్‌పల్లి గ్రామానికి చెందిన అమృత్ ఖాన్ గత 3నెలల నుంచి కనబడటం లేదని స్థానిక ఇందల్వాయి పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ మనోజ్ కుమార్‌కు కుటుంబ సభ్యులు సోమవారం ఫిర్యాదు చేశారు. గత 3నెలల నుంచి బంధువులు, ఇతర గ్రామాల్లో వెతికినా అమృత్‌ఖాన్ ఆచూకీ లభించలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. అదృశ్యమైన వ్యక్తికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఎవరికైనా సమాచారం ఉన్నట్లయితే స్థానిక పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని ఎస్ఐ తెలిపారు. అదృశ్యమైన యువకుడి కోసం పోలీసులు గాలింపు చేపట్టారు.

రాష్ట్రస్థాయి సైన్స్‌ఫెయిర్‌కు కంజర్ విద్యార్థులు

మోపాల్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్‌కు మండలంలోని కంజర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ఈనెల 7న నగరంలో జరిగిన జిల్లాస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ పోటీల్లో 8 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరిని సోమవారం పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన గోపాలకృష్ణ, పద్మశ్రీ, వెంకటలక్ష్మీలను ఉపాధ్యాయ బృందం ప్రశంసించారు. తమ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తంచేశారు. విద్యార్థులను ఈ సందర్భంగా అభినందించారు. కార్యక్రమంలో అమ్మఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కళ్యాణి, ఉపాధ్యాయులు వెంకటలక్ష్మి, రాణి, గోపాలకృష్ణ, క్రాంతికిరణ్, భూమయ్య, ఉమాగౌరి, విజయలక్ష్మి, కమిటీ సభ్యులు ఉన్నారు.



రాష్ట్రస్థాయి సైన్స్‌ఫెయిర్‌కు ఎంపికైన విద్యార్థులు

చికెన్ ధరలు

రకం	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	రూ.120	రూ.180	రూ. 200
వెన్‌కాబ్(కిలో)	రూ.125	రూ.185	రూ. 210

బంగారం ధరలు

బిస్కెట్ (10 గ్రా.)	ఆర్నమెంట్(10 గ్రా.)	వెండి(10 గ్రా.)
రూ.78,800	రూ.72,700	రూ.950

సినిమా గైడ్ నిజామాబాద్

పీవీఆర్ మల్టీప్లెక్స్.. వేణుమాల్

స్క్రీన్-1 : పుష్ప-2 (10.15, 2.20, 6.25, 10.30)
స్క్రీన్-2 : పుష్ప-2 (1.35, 5.40, 9.45)
స్క్రీన్-3 : పుష్ప-2 (10.00, 2.05, 6.10, 10.15)
స్క్రీన్-4 : పుష్ప-2 (1.50, 5.55, 10.00)

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్..

స్క్రీన్-1 : పుష్ప-2 (1.00, 4.45, 9.00)
స్క్రీన్-2 : పుష్ప-2 (11.00, 3.05, 7.00,10.35)
స్క్రీన్-3 : పుష్ప-2 (2.00, 6.00, 10.20)

దేవి : పుష్ప-2 (10.00, 2.00, 6.00, 10.00)
నటరాజ్ : పుష్ప-2 (హిందీ) (10.00, 2.00, 6.00, 10.00)
విజయ్ : పుష్ప-2 (10.00, 2.00, 6.00, 10.00)
లలితామహల్ : కేశవ చంద్ర రమావత్ (11.00, 2.00, 6.00, 9.00)

- నిజామాబాద్ అర్బన్